APTEL /25/A2860

# సీమ వార్త
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
సీమ వార్త తెలుగు దినపత్రిక ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా బ్యూరో ఇన్చార్జులు స్టాఫ్ రిపోర్టర్లు ఆర్సి ఇన్చార్జిలు వెంటనే కావలెను అర్హత కనీసం డిగ్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
వివరాలకు సంప్రదించండి
చీఫ్ ఎడిటర్ బీరె ఈశ్వరయ్య
9490860881

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 153 | పేజీలు : 4 | బుధవారం 11 మార్చి 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 5/-



# హోటల్.. హడల్!

- ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు
- పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో..
- గృహావసరాలకు, అత్యవసర సేవలు అందించే ఆస్పత్రులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- దీంతో వాణిజ్య సిలిండర్ల సరఫరా నిలిపివేసిన గ్యాస్ ఏజెన్సీలు
- రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లోని హోటళ్లపై ఎఫెక్ట్!
- చిన్న, మధ్యతరగతి రెస్టారెంట్లు, మెస్‌లు, టిఫిన్ సెంటర్లపైనా ప్రభావం పడే అవకాశం
- ఇప్పటికే ముంబై, బెంగళూరులో 20 శాతం వరకు మూతపడ్డ హోటళ్లు!
- గృహావసరాలపై ఆందోళన వద్దు.. సిలిండర్ల నిల్వలు పుష్కలంగా ఉన్నాయంటున్న అధికారులు



## పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం భారతీయులపై పడనీయవద్దు

- మంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం
- ఇరాన్ ఎం అమెరికా, ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్
- భారీగా పెరుగుతున్న పెట్రోలియం ఉత్పత్తులు ధరలు
- వాటి ప్రభావం భారతీయులపై పడకుండా చూడాలని మంత్రులకు ప్రధాని మోదీ ఆదేశం



## ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

ప్రజలెవరూ ఆందోళనకు గురికావొద్దు: మంత్రి నాదెండ్ల

ఎల్?పీజీ గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల

గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని వెల్లడి

గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం

**అమరావతి**

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వంట గ్యాస్ సరఫరాపై ఉన్నతాధికారులతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని ప్రజలెవరూ దీనిపై అనవసరమైన ఆందోళనకి గురి కావొద్దని మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి చేశారు. గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రస్తుతానికి ఇబ్బంది ఏమీ లేదని తెలిపారు. కీలకమైన ఈ సమయంలో ఎల్పీజీ గ్యాస్ అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా జిల్లాలవారీగా చర్యలు తీసుకోవాలనీ ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రానికి - మిగతా3లో

### తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా

# అమరావతి అభివృద్ధి



సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, మౌలిక వసతులపై ప్రధానంగా చర్చ,

తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ. 119 కోట్లు

**అమరావతి**

తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ భావితరాలకు అందించేలా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. క్రీడలు, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు ఉండాలని తేల్చి చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. - మిగతా3లో



## 'ప్రభుత్వం ముందు తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్'

- 'రేయింబవళ్లు నెహ్రూను విమర్శించేవారు నేడు ఆయనను ప్రశంసిస్తున్నారు': రిజిజుపై ప్రియాంక ఫైర్
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం
- రేయింబవళ్లు నెహ్రూను విమర్శించినవారు ఇప్పుడు ఆయన్ను ప్రశంసిస్తున్నారని ఎద్దేవా

# అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి



మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్ల ఏర్పాటుపై దృష్టి

2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాకారం చేయడమే లక్ష్యం

తాజాగా మరో రెండు ఎకనమిక్ రీజియన్లు ఏర్పాటు సహా వాటికి సీఈఓలను నియమించిన ప్రభుత్వం

అమరావతితో, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు

**అమరావతి**

'స్వర్ణాంధ్ర 2047' ప్రణాళిక అనేది 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి సాధించిన, సుసంపన్నమైన స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా స్థాపించడమే లక్ష్యంగా రూపొందించిన ఒక దీర్ఘకాలిక అభివృద్ధి స్ట్రాటజీ. ఈ ప్రణాళిక కింద రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కలిగించే విధంగా మూడు ప్రధాన ఎకనమిక్ రీజియన్లను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌గా ప్రకటించిన రాష్ట్రం మరో రెండు రీజియన్లను ప్రకటించి వాటికి సీఈవోలను కూడా నియమించింది. విశాఖపట్నం మొదటి రీజియన్: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమ్మిళత అభివృద్ధి లక్ష్యంతోనే ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో ఎకనమిక్ రీజియన్లూ ఏర్పాటు చేసింది. విజన్ స్వర్ణాంధ్ర-2027 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలోని 3 ప్రాంతాలను గ్లోబల్ ఎకనమిక్ హబ్?లుగా తీర్చిదిద్దనుంది. అయితే ఇప్పటికే విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్‌ను నీతి ఆయోగ్ - మిగతా3లో




## బంగాల్‌లో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం
- ఓటర్ల జాబితాలో తప్పు లేకుండా చూడటమే ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమన్న జ్ఞానేష్ కుమార్
- రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా:
- ఇలా చేస్తే ఎన్నికల కమిషన్ సహించదు

### 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు

## ప్రత్యేక అధికారుల నియామకం

ఏపీలో మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారులు

11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ

ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్న కలెక్టర్లు




**అమరావతి**

రాష్ట్రంలో 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తారు. నేటి నుంచి 6 నెలల పాటు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ పాలన అమల్లో ఉన్న కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కు మరో 6 నెలలు పొడిగించింది. కాకినాడకు ఈనెల 16 నుంచి పొడిగింపు వర్తిస్తుంది. ప్రత్యేక అధికారుల - మిగతా3లో

# హోటల్.. హడల్!

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం హోటల్ రంగాన్ని తీవ్రస్థాయిలో ప్రభావితం చేస్తోంది. గల్ఫ్ దేశాల నుంచి పెట్రో ఉత్పత్తుల దిగుమతికి ఆటంకాలు ఎదురవుతుండటంతో దేశంలో వాణిజ్యావసరాలకు ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. గృహావసరాలకు, అత్యవసర సేవలు అందించే ఆస్పత్రులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. మరోవైపు ఈ నెల 7వ తేదీ నుంచి గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచింది. కేంద్రం ఆంక్షల నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశాయి. దీంతో ఇప్పటికే ముంబై, బెంగళూరులో 20 శాతం హోటళ్లు మూతపడినట్లు తెలుస్తోంది. చిన్న, మధ్య తరగతి హోటళ్లు, మెస్‌లు, హాస్టళ్లపై సైతం దీని ప్రభావం పడుతోంది. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లోనూ సమస్య తలెత్తుతున్నట్టు సమాచారం.

**వీరికి హోటళ్లే ఆధారం**

తెలంగాణలో 1.49 కోట్ల గృహ వినియోగదారులు ఉండగా, నెలకు కోటికి పైగా సిలిండర్లు వినియోగమవుతున్నాయి. అలాగే 5 లక్షల వాణిజ్య కనెక్షన్లు ఉండగా, వినియోగం దానికి రెట్టింపు స్థాయిలో ఉంటుంది. కాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 వేలకు పైగా మీడియం స్థాయి హోటళ్లు, రెస్టారెంట్లు ఉండగా, చిన్న హోటళ్లు భారీ ఎత్తున ఉన్నాయి. మెస్‌లు, చిన్న చిన్న రోడ్డుపక్క హోటళ్లు లెక్కలేనన్ని ఉన్నాయి. ఇక స్టార్ హోటళ్లు, క్లబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్లు కూడా హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. చిన్న చిన్న హోటళ్లు రోజుకు ఒక సిలిండర్, పెద్దవి 3--5 వినియోగిస్తాయి. వినియోగదారులను బట్టి రెస్టారెంట్లు, బార్లలో కూడా రోజుకు ఐదుకు తక్కువ కాకుండా సిలిండర్ల వినియోగం ఉంటుంది. అదే స్టార్ హోటళ్లు రోజుకు 25 సిలిండర్లకు పైగా వినియోగిస్తాయి. కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, రామగుండం, కొత్తగూడెం వంటి నగరపాలక సంస్థలతో పాటు జిల్లా కేంద్రాలు, మునిసిపాలిటీలు, మండల కేంద్రాలలోని హోటళ్లలో కూడా గ్యాస్ సిలిండర్ల వినియోగం పెద్ద ఎత్తున ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, విద్యార్థులకు హోటల్ ఆహారమే ఆధారం. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపివేస్తే హోటళ్లు మూత పడడమే కాకుండా లక్షలాది మంది ఉపాధికి



గండి పడుతుంది.

**60--65 శాతం ఎల్పీజీ దిగుమతి**

భారత్ 60--65 శాతం ఎల్పీజీ కోసం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాల నుంచి సరఫరా ఆగిపోవడంతో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. 2025లో ఎల్పీజీ వినియోగం 31 మిలియన్ టన్నులకు చేరగా, దేశీయంగా గ్యాస్ ఉత్పత్తి కేవలం 12--13 మిలియన్ టన్నులకే పరిమితమవడంతో సమస్య మరింత ఉధృతమైంది.

**ప్రత్యామ్నాయాల అన్వేషణలో హోటల్ రంగం**

తాజా పరిస్థితులతో ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు హోటల్ రంగం మొగ్గు చూపుతోంది. ఎలక్ట్రిక్ స్టవ్‌లు, బయోగ్యాస్ వంటి ఆప్షన్లు పరిశీలిస్తున్నప్పటికీ, అవి ఖర్చుతో కూడుకున్నవే గాక తక్షణ పరిష్కారానికి వీలుకానివనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు వంటగదుల్లో విద్యుత్ వినియోగం పెంచే ఆలోచనలో హోటళ్ల యజమానులు ఉన్నారు.

**హైదరాబాద్‌లో పుష్కలంగా నిల్వలు**

యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడుతుందనే ప్రచారంతో సాధారణ రోజుల కంటే ఇప్పుడు గృహ వినియోగం బుకింగ్‌ల సంఖ్య 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో సిలిండర్ల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, వినియోగదారులు అనవసరంగా భయాందోళన చెందవద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి: భారత్ గ్యాస్**

వంట గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారంతో ప్రజలు ఆందోళన చెందుతుండడంతో గ్యాస్ కంపెనీలు అప్రమత్తమ య్యాయి. భారత్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్..ఎల్పీజీ వినియోగదారులు ఆందోళన చెందవద్దంటూ సంక్షిప్త సందేశాలు పంపుతోంది. 'ఇంధన సరఫరాలో కొరత ఉందని సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదారి పట్టించే, ఆధార రహితమైన వార్తలు ప్రచారం చేస్తున్నారు. దేశంలో ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉంది. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాం. ఇంధనాన్ని సమర్థవంతంగా, అవసరానికి అనుగుణంగా వినియోగించడం మంచిది' అని బీపీసీఎల్ ఆంగ్లంలో ఎస్ఎంఎస్‌లు పంపించింది. అయితే గృహ వినియోగదారులు ఒకసారి గ్యాస్ బుక్ చేసిన తర్వాత మరోసారి బుక్ చేయాలంటే ఇప్పటివరకు ఉన్న 21 రోజుల గడువును 25 రోజులకు పెంచుతూ ఆయిల్ కంపెనీల నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఏజెన్సీలు చెబుతున్నాయి.

**హోటళ్లు మూతపడే ప్రమాదం: హోటల్స్ అసోసియేషన్**

వాణిజ్య ఎల్పీజీ సరఫరా నిలిచిపోతే హోటల్ రంగం మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర హోటళ్ల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటరెడ్డి, కార్యదర్శి సీహెచ్ వేణుగోపాల్ తదితరులు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి సమస్యను వివరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మంత్రి ఢిల్లీకి వెళ్లిన కారణంగా వచ్చిన తర్వాత ఆయన్ను కలుస్తామని వెంకటరెడ్డి 'సాక్షి'కి తెలిపారు. ఇప్పటివరకు హైదరాబాద్ నగరంలో హోటళ్లు మూతపడిన దాఖలాలు లేవని, కానీ సోమవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారని ఆయన వివరించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం భారతీయులపై పడనీయవద్దు

పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యం లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులకు మంగళవారం కీలక సూచనలు చేశారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు, సరఫరాలపై పడే ప్రభావం నుంచి భారతీయులకు రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర మంత్రులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేసినప్పటి నుంచి పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతేకాదు భారతదేశంలో ఎల్?పీజీ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏర్పడవచ్చనే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఎందుకంటే, భారతదేశం తన ముడిచమురు, సహజ వాయువు అవసరాల కోసం దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అందుకే పెరిగిన ధరల భారం సామాన్య ప్రజలపై పడకుండా ప్రధాని మోదీ తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారని చెప్పాయి.

**మంత్రులతో మోదీ భేటీ**

మంగళవారం ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్?, చమురు శాకామంత్రి హర్దీప్? సింగ్ పూరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?, వాణిజ్య శాఖామంత్రి పీయూశ్? గోయల్?లతో భేటీ అయ్యారు. ప్రస్తుతం



దేశంలోని ఇంధన నిల్వల పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. నిజానికి భారతదేశంలో తన ఇంధన అవసరాల కోసం పశ్చిమాసియా దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే, ప్రస్తుతం ఇతర దేశాల నుంచి కూడా చమురు దిగుమతులు చేసుకుంటోంది. ముఖ్యంగా అమెరికా, రష్యా, వెనెజువెలా, ఆస్ట్రేలియా సహా ఇతర ఓషియానిక్? దేశాల నుంచి ముడి చమురును సేకరిస్తోందని సమాచారం.

**వంట గ్యాస్?కు అధిక ప్రాధాన్యత**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం, దేశంలో ఎల్?పీజీ, సీఎన్?జీ, పైప్?డ్? వంట గ్యాస్? సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా, సహజ వాయువు కేటాయింపుల క్రమాన్ని మార్చింది. గృహ అవసరాలకు, రవాణా రంగాలకు నిరంతరాయంగా సరఫరాలు చేసేందుకు వీలుగా ఎల్?పీజీ ఉత్పత్తి, సీఎన్?జీ, పైప్?డ్? వంట గ్యాస్?కు మిగిలిన అన్ని రంగాల కంటే అధిక ప్రధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మన దేశ? గ్యాస్ సరఫరా 30 శాతం మేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. భారతదేశంలో రోజు వారీ గ్యాస్ వినియోగం 191 మిలియన్ స్టాండర్డ్? క్యూబిక్? మీటర్లు. ఇందులో సగభాగం దిగుమతుల ద్వారానే వస్తోంది. హోర్ముజ్ జలసంధి గుండా ట్యాంకర్ల రాకపోకలు నిలిచిపోవడంతో, పశ్చిమాసియా నుంచి రావాల్సిన సుమారు 60 ?మిలియన్ స్టాండర్డ్? క్యూబిక్? మీటర్ల గ్యాస్ సరఫరా నిలిచిపోయింది. అందుకే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ద్రవీకృత సహజ వాయువు (ఎల్?ఎన్?జీ)ను తిరిగి వర్గీకరించారు. దీని ప్రకారం, ఎల్?పీజీ ఉత్పత్తి, సీఎన్?జీ, పైప్?డ్ వంట గ్యాస్? డిమాండ్?ను 100 శాతం తీర్చనున్నారు. వాణిజ్య వినియోగదారులకు 80 శాతం, ఎరువుల యూనిట్లకు 70 శాతం మేర అవసరాలు తీర్చనున్నారు. కాగా, బ్లాక్ మార్కెట్? విక్రయాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సిలిండర్ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. దీనితో ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఎల్?పీజీ ఉత్పత్తిని 10 శాతం మేర పెంచినట్లు రిఫైనరీలు పేర్కొన్నాయి. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్? చేసి, ఎవరూ కృత్రిమ కొరత ఏర్పరచకుండా నిరోధించేందుకు పలు చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశాయి.ooooo

# 'ప్రభుత్వం ముందు తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్'

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ వేళ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఉదహరించడాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూను రేయింబవళ్లు విమర్శించే వారు ఇప్పుడు ఆయన వ్యాఖ్యలను ఉటంకిస్తున్నారని ఎద్దేవా చేశారు.

**అందుకేనా నన్ను రేయింబవళ్లు విమర్శిస్తున్నారు?**

తాను నవ్వుతున్నానని రిజిజు చెబుతున్నారని, అందుకే రేయింబవళ్లు తనను విమర్శిస్తున్నారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. తమ వాదన కోసం రిజిజు నెహ్రూ వ్యాఖ్యలను ఉటంకించారని తాను తెలియజేస్తున్నానన్నారు. "వారు (రిజిజును ఉద్దేశించి) అకస్మాత్తుగా నెహ్రూను గౌరవించడం ప్రారంభించారు. నెహ్రూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం అలాంటి ప్రసంగం చేశారు " అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

**'ప్రభుత్వం ముందు తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్'**

కేంద్ర ప్రభుత్వం ముందు తలవంచని ఏకైన వ్యక్తి ఉన్నారని, ఆయనే ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అని ప్రియాంక గాంధీ తెలిపారు. ఈ సభలో విపక్ష నేత ఎటువంటి సంకోచం లేకుండా నిజాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ట్రెజరీ బెంచీలపై కూర్చున్న వారు ఆ సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

**అమెరికా ముందు భారత ప్రభుత్వం తలవంచింది!**



పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంపై ప్రియాంక మండిపడ్డారు. ట్రేడ్ డీల్‌పై సంతకం చేయడం ద్వారా భారత ప్రభుత్వం అమెరికా ముందు తలవంచిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వ సంస్థలను నాశనం చేసిందని విమర్శించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ సంస్థలను కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయని తెలిపారు.

**రాహుల్ ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవు!**

కేంద్ర ప్రభుత్వం స్పీకర్ ఓం బిర్లాపై ఒత్తిడి తెచ్చి ఆయన స్వాతంత్ర్యానికి ఆటంకం కలిగించిందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అందుకే ఓం బిర్లాపై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని తీసుకురావాల్సిన అవసరం వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ సభలో లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేవని విమర్శించారు. అందువల్లే ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్రం ప్రభుత్వం సభలో అసంబద్ధమైన అంశాలను లేవనెత్తుతోందని పేర్కొన్నారు.

**నెహ్రూ వ్యాఖ్యలను ఊటంకించిన రిజిజు**

స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం సభలో చర్చ జరిగింది. ఈ క్రమంలో 1954లో అప్పటి లోక్‌సభ స్పీకర్ జీవి మౌలంకర్‌ను తొలగించే తీర్మానంపై చర్చ సందర్భంగా నెహ్రూ చేసిన వ్యాఖ్యలను రిజిజు ఉదహరించారు. "స్పీకర్‌కు ఎదురుగా కూర్చున్న గౌరవ సభ్యులు (ఎంపీలు), అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసినవారు, దానికి మద్దతు ఇచ్చినవారు దయచేసి తీర్మానాన్ని ఓ సారి చదవండి. దానిపై సంతకం చేయడం దుర్మార్గం. ఈ తీర్మానంపై సంతకం చేసే ముందు ఎంపీలు అసలు దాన్ని చదివారా అనే సందేహం నాకు కలుగుతోంది. వారు దానిని చదివి ఉంటే ఆ పత్రంపై సంతకం చేసే ముందు వందసార్లు సంకోచించేవారు" అని నెహ్రూ చెప్పినట్లు రిజిజు లోక్‌సభలో మాజీ ప్రధాని వ్యాఖ్యలను ఉటంకించారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని లోక్‌సభలో విపక్షనేతగా పని చేసి ఉంటే ఆమె మంచి పనితీరును కనబర్చేవారని కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. "ప్రియాంక గాంధీ అక్కడ కూర్చుని నవ్వుతున్నారు. ఆమెను లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా చేసి ఉంటే మంచి పనితీరు కనబర్చేవారు. కనీసం ఆమె సభలో కూర్చుని వింటున్నారు, నవ్వుతున్నారు " అని రిజిజు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో రిజిజుపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. నెహ్రూను రేయింబవళ్లు విమర్శించే వారు ఇప్పుడు ఆయన వ్యాఖ్యలను ఉటంకిస్తున్నారని కౌంటర్ వేశారు.

## ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ రాజీనామా...
## వెంటనే పెరిగిన షేర్ల ధర

**వ్యక్తిగత కారణాలుగా పేర్కొన్నప్పటికీ, సంక్షోభం తర్వాతే ఈ నిర్ణయం**
**గత డిసెంబర్‌లో ఇండిగో తీవ్ర ఆపరేషనల్ ఇబ్బందులు ఎదుర్కొన్న వైనం**
**తాత్కాలిక బాధ్యతలు చేపట్టనున్న సహ వ్యవస్థాపకుడు రాహుల్ భాటియా**
**సీఈఓ రాజీనామా వార్తతో 3 శాతం పైగా పెరిగిన ఇండిగో షేర్లు**

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) పీటర్ ఎల్బర్స్ తన పదవికి తక్షణమే రాజీనామా చేశారు. గత డిసెంబర్‌లో సంస్థ ఎదుర్కొన్న తీవ్రమైన ఆపరేషనల్ సంక్షోభం జరిగిన మూడు నెలలకే ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. అయితే, రాజీనామాకు వ్యక్తిగత కారణాలను ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఇండిగో సంస్థ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఎల్బర్స్ రాజీనామా తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించింది. "వ్యక్తిగత కారణాల వల్ల సీఈఓ పదవి నుంచి తప్పుకుంటున్నాను. నోటీస్ పీరియడ్‌ను మినహాయించాలని కోరుతున్నాను" అని ఎల్బర్స్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన రాజీనామాను ఇండిగో బోర్డు ఆమోదించింది. 2022 సెప్టెంబర్ నుంచి ఆయన అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపింది. కొత్త సీఈఓను నియమించే వరకు సంస్థ సహ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా తాత్కాలికంగా బాధ్యతలు నిర్వహిస్తారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండిగో చరిత్రలోనే అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంది. భారీ సంఖ్యలో విమానాలు రద్దు కావడం, గంటల తరబడి ఆలస్యమవ్వడంతో వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒకానొక దశలో ఒకే రోజు 300కు పైగా విమానాలు రద్దయ్యాయి. పైలట్ల కొరత, డీజీసీఏ కొత్త నిబంధనలు వంటివి ఈ సమస్యకు కారణమయ్యాయి. ఈ వైఫల్యాలపై అప్పట్లో ఎల్బర్స్ స్వయంగా క్షమాపణలు చెప్పగా, డీజీసీఏ ఆయనకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. కాగా, సీఈఓ రాజీనామా వార్తల నేపథ్యంలో ఇండిగో షేర్లు ఎన్ఎస్ఈలో 3.46 శాతం పెరిగి రూ.4,383.50 వద్ద ముగియడం విశేషం. పూర్తిస్థాయి సీఈఓ కోసం అన్వేషణ ప్రారంభించినట్లు సంస్థ తెలిపింది.

## బంగాల్‌లో అర్హులైన
## ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం




బంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను హింస, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం బాధ్యత అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. బంగాల్‌లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చీఫ్? ఎలక్షన్? కమిషనర్ బృందం బంగాల్‌లో పర్యటించింది. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలపై రెండు రోజుల సమీక్షల అనంతరం విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.

బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరును ఓటరు జాబితా నుంచి తొలగించబోమని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం ఉద్దేశమని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలో ఉన్న నిబంధనల ప్రకారమే అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, ఓటర్ల జాబితాలో తప్పు లేకుండా చూడటమే ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వ అధికారులు ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా పని చేయాలని చెప్పారు. బంగాల్?లో ఓటింగ్? శాతం ఎక్కువగా ఉందని, బంగాల్ ప్రజలు రాజ్యాంగాన్ని చాలా గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు బంగాల్ ప్రజలకు గర్వకారణమన్నారు. అధికారులు భయానికి, పక్షపాతానికి తావు లేకుండా పని చేయాలని సూచించారు.

**రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా:**

టీఎంసీ, బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గురించి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతదేశమంతటా రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారన్నారు. న్యాయపరమైన ఆదేశాల ప్రకారం కచ్చితంగా ప్రాసెస్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 28న చేసిన ఎస్?ఐఆర్? ప్రకారం ఓటర్ల జాబితా ప్రచురించిన తర్వాత, ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఓటర్ల జాబితాను సకాలంలో అప్లోడ్ చేస్తుందని ఆయన అన్నారు. దాదాపు 64 లక్షల మంది ఓటర్లను ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా నుంచి తొలగించిందని, మరో 60 లక్షల మందిని పరిశీలనలో ఉంచిందని అధికార పార్టీ టీఎంసీ చేసిన ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరణ ఇచ్చారు.

**ఇలా చేస్తే ఎన్నికల కమిషన్ సహించదు**

బంగాల్? అసెంబ్లీ ఎన్నికలు ఎన్ని దశల్లో జరగాలనేది రాష్ట్ర అధికార యంత్రాంగం చేపట్టే శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందన్నారు. రాజకీయ నాయకులు ఓటర్లను, ఎన్నికల అధికారులను బెదిరించడం, హింసను ప్రేరేపించండం లాంటి వాటిని చేస్తే ఎన్నికల కమిషన్ సహించదని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో, ఎటువంటి అలసత్వాన్ని సహించబోమన్నారు. బంగాల్‌లో దాదాపు 80,000 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో దాదాపు 61,000 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ తెలిపారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ బూత్‌లలో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుందని ఆయన చెప్పారు. గత ఏడాది నవంబర్‌లో సవరణ ప్రారంభమైనప్పటి నుంచి దాదాపు 63.66 లక్షల పేర్లు, అంటే దాదాపు 8.3 శాతం ఓటర్ల పేర్లు తొలగించారు, దీంతో ఓటర్ల సంఖ్య దాదాపు 7.66 కోట్ల నుంచి 7.04 కోట్లకు తగ్గింది.

**బంగాల్ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడంటే**

మరోవైపు బంగాల్ సహా దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్? రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం.

## ఆ ధైర్యం చేయకండి.. పిటిషనర్లపై సుప్రీం ఫైర్

దిల్లీ: జ్యుడిషియల్ అధికారులను ప్రశ్నిస్తూ..పిటిషన్ దాఖలు చేసిన పలువురిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్ ప్రక్రియలో తొలగించిన ఓటర్ల వివరాలు వెరిఫై చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం (ూబజూతీవఎవ జశీబతీ) నియమించిన జ్యుడిషియల్ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేయడాన్ని తప్పు పట్టింది. అప్పీళ్లను పరిశీలిస్తున్న అధికారులను ప్రశ్నించే ధైర్యం చేయొద్దని హెచ్చరించింది. అధికారులు ఇప్పటికే ఓవర్ టైం పని చేస్తున్నారని.. వారిని ఇంకేం చేయమంటారని అసహనం వ్యక్తం చేసింది. వారిపై ఫిర్యాదులు చేస్తే సహించబోమంది. పేర్ల తీసివేతపై అభ్యంతరం తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించలేదని ఆరోపిస్తూ.. దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రజల అప్పీళ్లను పరిశీలిస్తున్న జ్యుడిషియల్ అధికారులకు తగిన సాయం, లాజిస్టికల్ మద్దతు అందించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ బెంగాల్ ప్రభుత్వాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించారు. సర్ ప్రక్రియలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా వస్తున్న అప్పీళ్లను విచారించడానికి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులతో కూడిన అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జ్యుడిషియల్ అధికారులు తిరస్కరించిన ఓటర్ల అభ్యంతరాలను నూతన ట్రైబ్యునల్ పరిశీలిస్తుందని తెలిపారు.

# 11 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల నియామకం

-మొదటిపేజీ తరువాయి

పాలనపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

11 మున్సిపల్ కార్యాలయాల్లో: రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లోని 86 స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 11 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు నుంచి 6 నెలల పాటు లేదా ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. విజయనగరం, విశాఖపట్నం, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కడప, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఇవాళ్టి నుంచి స్థానిక కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్నారు.

**నోటిఫికేషన్ జారీ:**

వీటితోపాటు ఇప్పటికే కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్పెషల్ ఆఫీసర్ పాలన అమల్లో ఉండగా అక్కడ మరో 6 నెలలు పొడిగించారు. ప్రస్తుతం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్?కు స్పెషల్ ఆఫీసర్?గా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు.

ఆ మున్సిపాలిటీలకు స్పెషల్ గ్రేడ్: మరో రెండు మున్సిపాలిటీల హోదా పెంచుతూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పెద్దాపురం, జగ్గయ్యపేట మునిసిపాలిటీల హోదాను గ్రేడ్ 2 నుంచి స్పెషల్ గ్రేడ్ కు పెంచింది. 2022 నుంచి ఏటా ఆదాయం పెరగడం, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేసిన ప్రభుత్వం హోదా పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు విడివిడిగా నోటిఫికేషన్లు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్?ను ఆదేశించింది.

ప్రాంతాల వారీగా పాలన వివరాలు: ఇచ్ఛాపురం, పలాస కాశీబుగ్గ, బొబ్బిలి, నెల్లిమర్ల, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, యలమంచిలి, నర్సీపట్నం, పెద్దాపురం, తుని, ఏలేశ్వరం, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, అమలాపురం, రామచంద్రాపురం, మండపేటల్లో ప్రత్యేక అధికారుల పాలన విధించారు. అదే విధంగా ముమ్మిడివరం, కొవ్వూరు, నిడదవోలు, నర్సాపూర్, నూజివీడు, జంగారెడ్డిగూడెం,పెడన, ఉయ్యూరులో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది.

వీటితో పాటు నందిగామ, తిరువూరు, తెనాలి, రేపల్లె, చీరాల, పిడుగురాళ్ల, మాచర్ల, సత్తెనపల్లి, చిలకలూరిపేట, వినుకొండ, అద్దంకి, చీమకుర్తి, మార్కాపూర్, గిద్దలూరు, కనిగిరి, ఆత్మకూరు(ఎన్), వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూర్, పుంగనూర్, పలమనేరు, నగరి, రాయదుర్గ్, కళ్యాణదుర్గం, తాడిపత్రి, గుంతకల్, గుత్తి, ధర్మవరం, హిందూపూర్, మడకశిరలో ప్రత్యేక అధికారులను నియమించారు.

పాలనా పరంగా సరళీకృతం చేసేలా: అదే విధంగా కదిరి, పుట్టపర్తి, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూర్, యర్రగుంట్ల మున్సిపాలిటీల్లో సైతం ప్రజాప్రతినిధుల పాలన ముగిసింది. ఇక మదనపల్లి, రాయచోటి, నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూర్ (కె), నందికొట్కూర్, గూడూర్( కె)లో, ఆదోని, ఎమ్మిగనూర్?లలో ప్రత్యేక అధికారుల పాలన విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రేడ్ 1, 2, 3 మున్సిపాల్టీలకు పరిస్థితిని బట్టి జాయింట్ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలను ఇన్?చార్జ్?లుగా నియమించారు.

ప్రజలకు పరిపాలనాపరంగా ఎక్కడా ఏ విధమైన సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్?కు రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కె సురేశ్ కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# క్రిస్టియన్ కార్డు ఎవరికి లాభం... ఎవరికి నష్టం



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం 'మతం' చుట్టూ సాగుతున్న రాజకీయం పెను దుమారం రేపుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఒక నిర్దిష్ట మతానికే పరిమితమైన పార్టీగా చిత్రీకరించడంలో తెలుగుదేశం కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా శాసనమండలి వేదికగా జరిగిన పరిణామాలు, సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులు వైసీపీని తీవ్రమైన ఆత్మరక్షణలో పడేశాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం నుంచి మతపరమైన అంశాల వైపు మళ్లుతోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత విశ్వాసాలను ఆసరాగా చేసుకుని, ఆ పార్టీని ఒక క్రిస్టియన్ పార్టీగా ముద్ర వేయడం ద్వారా హిందూ ఓటు బ్యాంకును దూరం చేయాలనేది టీడీపీ పక్కా వ్యూహంగా కనిపిస్తోంది.శాసన మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు నేరుగా మండలి చైర్మన్ మోషేన్ రాజు, జగన్మోహన్ రెడ్డిలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. తామంతా హిందువులమని, వారు క్రిస్టియన్లని ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది. దీనిపై మోషేన్ రాజు తాను హిందువునని స్పష్టం చేయడం, అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పడంతో సభలో ఆ వివాదం ముగిసినట్లు కనిపించినా, అసలు కథ సోషల్ మీడియాలో మొదలైంది.సభలో అచ్చెన్నాయుడు వెనక్కి తగ్గినప్పటికీ, టీడీపీ సోషల్ మీడియా విభాగం మాత్రం మోషేన్ రాజు గతంలో చర్చిల్లో పాల్గొన్న వీడియోలు, ఆయన మతపరమైన నేపథ్యాన్ని సూచించే ఫోటోలను బయటపెట్టింది. "నోటితో హిందువునని చెబుతూ, ఆచరణలో క్రిస్టియానిటీని పాటిస్తున్నారు" అనే అర్థం వచ్చేలా చేస్తున్న ప్రచారం వైసీపీని ఇరకాటంలో పడేసింది. ఈ పరిణామం వల్ల పార్టీ నాయకత్వం సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చ జరగాలని వైసీపీ పట్టుబట్టింది. ప్రభుత్వం చర్చకు వెనకాడుతోందని ప్రచారం చేసుకున్న వైసీపీకి, తీరా చర్చ మొదలయ్యాక సీన్ రివర్స్ అయ్యింది. చర్చను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో వైసీపీ సభ్యులు విఫలమయ్యారు. కేవలం సాంకేతిక అంశాల మీద కాకుండా, భావోద్వేగ అంశాల మీద ప్రభుత్వం చేసిన దాడిని వారు తిప్పికొట్టలేకపోయారు. వైసీపీ హయాంలోనే అపవిత్రం జరిగిందని, హిందూ ధర్మంపై ఆ పార్టీకి గౌరవం లేదని మంత్రులు చేసిన ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. జగన్ 'డిక్లరేషన్' అంశాన్ని కూడా దీనికి ముడిపెట్టడంతో, వైసీపీ కేవలం ఒక మతానికే కొమ్ముకాస్తోందనే భావనను కలిగించడంలో టీడీపీ కూటమి సక్సెస్ అయ్యింది.రాజకీయాల్లో ఒకసారి ముద్ర పడితే దాన్ని చెరిపేసుకోవడం చాలా కష్టం. గతంలో బీజేపీపై ఉన్న 'హిందుత్వ' ముద్రను ఆ పార్టీ బలంగా వాడుకోగా, ఇప్పుడు వైసీపీపై పడుతున్న 'క్రిస్టియన్ పార్టీ' ముద్రను టీడీపీ ఎన్నికల అస్త్రంగా మలుచుకుంటోంది. జగన్మోహన్ రెడ్డి తాను అన్ని మతాలను గౌరవిస్తానని చెబుతున్నా, పార్టీలోని కీలక నేతల మతపరమైన నేపథ్యాలను సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టడం ద్వారా వైసీపీని హిందూ వ్యతిరేక పార్టీగా చూపించే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. దీనివల్ల తటస్థంగా ఉండే హిందూ ఓటర్లు వైసీపీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. తిరుమల వంటి సున్నితమైన అంశాల్లో తడబడటం, సొంత పార్టీ నేతల మతపరమైన క్లారిటీ లేకపోవడం వైసీపీకి పెద్ద మైనస్ పాయింట్లుగా మారుతున్నాయి.

# తగ్గేది లేదంటున్న కొలికపూడి

**విజయవాడ**

టీడీపీలో కొలికపూడి చిచ్చు తగ్గడం లేదు. అమరావతి ఉద్యమకారుడు ఇప్పుడు టీడీపీకి మింగుడుపడని నేతగా మారారు. విజయవాడ ఎంపీని చూపించి ఆయన టీడీపీని టార్గెట్ చేస్తున్నారన్న ఆగ్రహం కనిపిస్తోంది.తెలుగుదేశం పార్టీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ప్రస్తుతం ఒక పెను తుఫానును సృష్టిస్తోంది. అమరావతి పరిరక్షణ ఉద్యమం నుండి పుట్టిన నాయకుడిగా, చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆయన, ఇప్పుడు అదే పార్టీకి అతిపెద్ద సమస్యగా పరిణమించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తో విభేదాలను సాకుగా చూపుతూ, ఆయన సాగిస్తున్న విమర్శలు నేరుగా పార్టీ ప్రతిష్ఠనే దెబ్బతీస్తున్నాయని ఆ పార్టీ అగ్రనేతలు మండి పడుతున్నా ఏమీ చేయలేకపోతున్నారు. అమరావతి ఉద్యమ సమయంలో పోరాట పటిమను చూసి, స్థానిక నేతల వ్యతిరేకత ఉన్నప్పటికీ తిరువూరు నుంచి చంద్రబాబు ఆయనకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. అయితే, గెలిచిన నాటి నుండి కొలికపూడి తన బాణాలను ప్రత్యర్థులపై కాకుండా సొంత పార్టీ నేతలపైనే గురిపెడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో లేని భయం ఇప్పుడు ఉందంటూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు టీడీపీకి తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇది కేవలం ఎంపీతో ఉన్న పట్టింపుల వల్ల చేస్తున్న విమర్శలు కాదని, పార్టీని టార్గెట్ చేయడమే ఆయన ప్రధాన లక్ష్యమని కేడర్ భావిస్తోందిఅమరావతి ఉద్యమానికి ముందు కొలికపూడి వైసీపీ సానుభూతిపరుడిగా ఉండేవారన్న గతాన్ని ఇప్పుడు టీడీపీ శ్రేణులు గుర్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఆయన అనుసరిస్తున్న తీరును బట్టి, ఆయనను జగన్ కోవర్ట్ గా సోషల్ మీడియాలోనూ, అంతర్గత చర్చల్లోనూ సంబోధించడం మొదలైంది. జగన్ హయాంలో రక్షణ ఉందని, ఇప్పుడు బెదిరింపులు వస్తున్నాయని ఆయన అనడం వెనుక లోతైన రాజకీయ అర్థం ఉందని, ఇది ప్రత్యర్థులకు ఆయుధాలను అందించడమేనని పార్టీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.ఇంత వివాదం జరుగుతున్నా నారా లోకేష్ ఆయనను విందుకు ఆహ్వానించడం, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నచ్చజెప్పే ప్రయత్నం చేయడం వెనుక బలమైన కారణాలు ఉండవచ్చునని చెబుతున్నారు. ఒక దళిత ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకుంటే అది వర్గపరంగా తప్పుడు సంకేతాలు వెళ్తుందనే ఆందోళన ఒకటైతే, అమరావతి ఉద్యమకారుడిగా ఆయనకున్న గుర్తింపు వల్ల వెంటనే చర్యలు తీసుకోవడానికి అధిష్ఠానం వెనుకాడుతోందని చెబుతున్నారు. ఈ వెసులుబాటుతో ఆయన పార్టీ క్రమశిక్షణను గాడి తప్పిస్తున్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయికొలికపూడి వైఖరి వల్ల పార్టీ క్యాడర్ నైతిక స్థైర్యం దెబ్బతింటోంది. ఒక ఎమ్మెల్యే బహిరంగంగా పార్టీ విధానాలను తప్పుబట్టడం క్రమశిక్షణారాహిత్యానికి పరాకాష్ట అని క్షేత్రస్థాయి కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. చర్యలు తీసుకుంటే ఆయనను బాధితుడిగా చూపి ప్రతిపక్షం రాజకీయం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తీసుకోకపోతే అంతర్గత నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉంది. పార్టీ కన్నా ఎవరూ ఎక్కువ కాదని నిరూపించాల్సిన బాధ్యత ఇప్పుడు చంద్రబాబు నాయుడిపైనే ఉంది. ఎప్పటికప్పుడు ఆయన అంతా సర్దుబాటు అయిందని చెబుతున్నప్పటికీ ఒక్క రోజు కూడా ఈ సర్దుబాటు ఉండటం లేదు.

## తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అమరావతి అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, సెక్రటేరియేట్, హెచ్వోడీ భవనాల్లో కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించారు. సీఆర్డీఏ నుంచి వచ్చిన వివిధ ప్రతిపాదనలను సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయించారు.

**హెచ్ఓడీ టవర్ల నిర్మాణానికి రూ.2,316 కోట్లు:**

తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు కేటాయింపునకు ఆమోదం లభించింది. పంచాయితీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్డీకి 5 ఎకరాల కేటాయించేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2316 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. అందుకుగాను రూ. 119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

**అధికారులకు సీఎం దిశానిర్దేశం**

నీరుకొండ వద్ద చేపట్టే టూరిజం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్న సీఎం, అందుకు మొత్తంగా 167 ఎకరాల విస్తీర్ణంలో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టులో వాటర్ ఫ్రంట్, కల్చరల్ సెంటర్ తదితర విభాగాలు వస్తాయని, పర్యాటకంతో పాటు నిత్యం రకరకాల కార్యక్రమాలు నిర్వహించుకునే వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. హోటళ్లు, అమ్యూజ్?మెంట్? పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో క్రీడా రంగం అతి పెద్ద ఆదాయ వనరు కాబోతోందన్న సీఎం, దీనికి బీసీసీఐ, ఐసీసీ సంస్థలే అతి పెద్ద ఉదాహరణ అని వివరించారు. ఒకప్పుడు నిధుల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఇప్పుడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా క్రికెట్ బోర్డులు ఎదిగాయన్నారు. ఇదే విధంగా మరికొన్ని క్రీడలు సైతం కమర్షియలుగా టర్న్ అవుతాయన్న చంద్రబాబు ఇలాంటి వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. అమరావతిలోని స్పోర్ట్స్ సిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఇదే విధంగా రూపొందించామని తెలిపారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని వదులుకోకూడదని పెద్ద సంస్థలు భావిస్తుండడం కూటమి ప్రభుత్వానికి ఉన్న క్రెడిబులిటీ అని చెప్పారు. అమరావతిలో తెలుగు కల్చరల్ సెంటర్:? ఓవైపు రాజధానిలో పనులను త్వరితగతిన చేపట్టేలా పర్యవేక్షణ చేస్తూనే పెట్టుబడులు పెట్టే సంస్థలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించబోతున్న తెలుగు కల్చరల్ సెంటర్ కు మంచి పేరును పరిశీలించాలని సూచించారు. రాజధానిలో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఓ పెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

-మొదటిపేజీ తరువాయి

అందుబాటులో ఉన్న గ్యాస్ నిల్వల గురించి అధికారులతో మంత్రి నాదెండ్ల చర్చించారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అవసరం అయితే వాణిజ్య అవసరాలకు అందించే ఎల్పీజీ గ్యాస్?ను ప్రాధాన్యతల ప్రకారం అందించే ఏర్పాటు చేస్తామని వివరించారు. హెచ్?పీసీ విశాఖపట్నం రిఫైనరీ, మంగళూరు నుంచి వచ్చే హస్సన్ చర్లపల్లి పైపులైను, విశాఖలోని హెచ్?పీసీ, బీపీసీ, ఐఓసీల ద్వారా రాష్ట్రం నుంచి సరఫరా అవుతున్న గ్యాస్ సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని నాదెండ్ల పేర్కొన్నారు. వదంతుల వ్యాప్తిపై కఠిన చర్యలు: అంతేకాకుండా రోజువారీ అవసరాలకు సరిపడా నిల్వల్లో ఏ మాత్రం తేడా వచ్చినా, ప్రత్యామ్నాయంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముందుకు వెళ్తామని నాదెండ్ల స్పష్టం చేశారు. ప్రత్యేక నిఘా బృందాలను నియమించుకొని గ్యాస్ పక్కదోవ పట్టకుండా జాయింట్ కలెక్టర్లు నియంత్రించాలని ఇష్టానుసారం ధరలు పెంచినా, వదంతులు వ్యాప్తి చేసినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

**గ్యాస్ సరఫరాపై ప్రత్యేక దృష్టి**

గ్యాస్ సరఫరాపై ప్రత్యేక దృష్టి ఎప్పటికప్పుడు జిల్లాల వారీగా సరఫరా చైన్?ను పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సరఫరాలో లోపాలు వస్తే వెంటనే సరిదిద్దే ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి నాదెండ్ల ఆదేశించారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు సైతం గ్యాస్ సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి నిలపాలని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తోందని మంత్రి నాదెండ్ల ఈ సందర్భంగా తెలియజేశారు.

## అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి



-మొదటిపేజీ తరువాయి

సహకారంతో ఏర్పాటు చేసి, 2025 నవంబర్ 13న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఆ రీజియన్‌ను అధికారికంగా ప్రారంభించారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ ఏర్పాటుతో రాష్ట్రంలోని ఉత్తర ఆంధ్ర ప్రాంతానికి ఆర్థిక వృద్ధికి కొత్త దారులు తెరుచుకున్నాయి. ఈ రీజియన్?కు రూ.500 కోట్లు బడ్జెట్?లో కేటాయించింది. మరో రెండు ఎకనమిక్ రీజియన్లు: తాజాగా, రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు ఎకనమిక్ రీజియన్లు ప్రకటించింది. అమరావతి ఎకనమిక్ రీజియన్ , తిరుపతి ఎకనమిక్ రీజియన్?లను ఏర్పాటు చేసింది. ఈ రెండు రీజియన్ల ద్వారా రాష్ట్రంలోని మధ్య , దక్షిణ ఆంధ్ర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదం చేయాలని ఉద్దేశించింది. రెండు జోన్లకు 9 జిల్లాలతో: అమరావతి ఎకనమిక్ రీజియన్ 9 జిల్లాలతో ఏర్పాటు చేసింది. ఈ జిల్లాలు: ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం. ఈ రీజియన్ సుమారు 44,962 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. అమరావతి ఎకనమిక్ రీజియన్ సీఈఓగా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్?ను నియమించారు. తిరుపతి ఎకనమిక్ రీజియన్ కూడా 9 జిల్లాలతో ఏర్పాటైంది. ఈ జిల్లాలు: తిరుపతి, ూ్రూ= నెల్లూరు, అనంతపురం,ొూ= కడప, శ్రీ సత్యసాయి, కర్నూలు, చిత్తూరు, నంద్యాల, అన్నమయ్య. తిరుపతి ఎకనమిక్ రీజియన్ సీఈఓగా ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాను ప్రభుత్వం నియమించింది. మూడు ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాంతీయ మండళ్లు: ఈ ఎకనమిక్ రీజియన్ల సీఈఓలకు ప్రభుత్వం ముఖ్యంగా ప్రాంతీయ మాస్టర్ ప్లాన్‌ల అమలు, సమన్వయం , పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. ప్రాంతాల్లో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, సంస్థాగత భాగస్వామ్యాల సౌకర్యాన్ని పెంచడం వంటివి ముఖ్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు. ఇందుకోసం, ఇప్పటికే మూడు ప్రాంతాలకు ప్రత్యేకంగా ప్రాంతీయ మండళ్లు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ మండళ్లు ఎకనమిక్ రీజియన్ల మధ్య సమన్వయాన్ని, సమగ్ర అభివృద్ధిని సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక పాత్ర పోషిస్తాయి. ప్లానింగ్ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు: ఈ విధంగా, స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక కింద రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు సమానంగా, సమగ్ర అభివృద్ధిని కల్పిస్తూ, పెట్టుబడులను రప్పించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఒక శక్తివంతమైన, సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు తీసుకుంటోంది. ప్లానింగ్ శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ చర్యలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఆర్థిక ప్రగతి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నూతన పెట్టుబడుల ప్రవాహం పెరిగి, 2047 నాటికి రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఎదగడం సాధ్యం అయ్యే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.



## ఆన్‌లైన్ వేధింపులపై పోలీసులకు లావణ్య త్రిపాఠి ఫిర్యాదు!

టాలీవుడ్ నటి, మెగా వారసుడు వరుణ్ తేజ్ భార్య లావణ్య త్రిపాఠి తన పరువుకు భంగం కలిగించే వారిపై న్యాయ పోరాటానికి దిగారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తనపై, మెగా కుటుంబంపై అసభ్యకరమైన పోస్టులు పెడుతూ వేధింపులకు పాల్పడుతున్న అకౌంట్లపై ఆమె సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిరంతరం వేధింపులకు గురిచేస్తూ, తన ప్రైవసీకి భంగం కలిగిస్తున్నారనే ఉద్దేశంతో ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా ‘పర్పుల్ క్రియాన్00’ అనే ఖాతా ద్వారా గత కొంతకాలంగా లావణ్యను టార్గెట్ చేస్తూ అసభ్యకరమైన కామెంట్లు వస్తున్నట్లు సమాచారం. తన క్యారెక్టర్‌ను కించపరచడమే కాకుండా, కుటుంబ సభ్యులను కూడా వివాదాల్లోకి లాగడంపై లావణ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం విమర్శలు చేయడం వేరు, కానీ అసభ్యతకు పాల్పడటం నేరమని భావించిన ఆమె, పోలీసుల ద్వారా నిందితులకు బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారు. లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు ఐటీ చట్టం సెక్షన్ 67 (అశ్లీల సమాచారాన్ని ప్రసారం చేయడం) భారత న్యాయ సంహిత (ఃఔొ) సెక్షన్లు 78, 79 కింద కేసులు నమోదు చేశారు. ఈ అకౌంట్ వెనుక ఉన్న వ్యక్తులను ఐపీ అడ్రస్ ఆధారంగా గుర్తించే పనిలో సైబర్ క్రైమ్ విభాగం నిమగ్నమైంది. త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల మీద విమర్శలు చేయడం వేరు, కానీ వారి వ్యక్తిగత విషయాల గురించి అసభ్యంగా మాట్లాడటం నేరమని ఈ కేసు ద్వారా లావణ్య స్పష్టం చేశారు.



## ఇది నిశ్చితార్థం కాదు.. నా కావ్యమ్మకు అంటూ అదిరిపోయే ట్విస్ట్

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి ఓ ఇంటివాడు కాబోతున్నాడనే సంగతి తెలిసిందే. అంతే కాకుండా.. తనకు కాబోయే భార్యతో ఉన్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో సాయి శ్రీనివాస్ సీక్రెట్‌గా ఎంగేజ్మెంట్ చేసేసుకున్నాడు అంటూ వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. దీనిపై క్లారిటీ ఇస్తూ తాజాగా సాయి తన సోషల్ మీడియా వేదికగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. ’నా కావ్యమ్మకు.. జీవితానికి ఓ స్వంత అందమైన సమయం ఉంటుంది.. అది నిన్ను నా ప్రపంచంలోకి తీసుకువచ్చింది. నువ్వు నా లైఫ్‌లోకి వచ్చినందుకు థాంక్యూ. నీ రాకతో నా డేస్ మొత్తం సంతోషం అండ్ ఆనందంతో నిండిపోయాయి. నీ ముఖంలోని చిరునవ్వు ఎప్పటికీ పోనివ్వకుండా చూసుకుంటాను.. మనం ఎప్పటికీ కలిసి ఉండే రోజు కోసం నేను వేచి ఉండేలేకపోతున్నా.. ప్రేమతో నీ శ్రీని...’ అని తన పియాన్సీతో ఉన్న ఫొటోలను షేర్ చేశాడు. అలాగే నిశ్చితార్థం అయిపోయింది అని అనుకుంటున్న వారిని ఉద్దేశిస్తూ.. ‘అడుగుతున్న ప్రతి ఒక్కరికీ.. ఇది నిశ్చితార్థం కాదు.. కేవలం ఫ్యామిలీ అనౌన్స్‌మెంట్ మాత్రమే. వేడుకలు ఇంకా ప్రారంభం కాలేదు..తేదీలు త్వరలో ప్రకటించబడతాయి’ అంటూ చెప్పుకొచ్చాడు. కాగా.. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో కావ్య రెడ్డిని వివాహం చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో వీరి రోకా వేడుక ఇరు కుటుంబాల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. రోకా వేడుక కావ్య రెడ్డి నివాసంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో దర్శకులు బోయపాటి శ్రీను, అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, నిర్మాతలు శిరీష్, సాహు గారపాటి, రామ్ ఆచంట, మిర్యాల రవీందర్ రెడ్డి, నాగ వంశీ, కేకే రాధామోహన్, ధీరజ్ మొగిలినేని, హీరోయిన్ సంయుక్త తదితర సినీ ప్రముఖులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ కాగా.. ప్రతి ఒక్కరు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సీక్రెట్‌గా నిశ్చితార్థం చేసుకున్నాడని భావించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డి నిశ్చితార్థం, వివాహ తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలపడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు.




## సత్య ‘జెట్లీ’ షూటింగ్ పూర్తి

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా త్వరలో ‘జెట్లీ’తో అలరించబోతున్నారు. ప్రతిష్టాత్మక మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్ పోస్టర్స్, గ్లింప్స్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా మరో అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన స్పెషల్ వీడియోలో సత్య ఫన్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా తెలుగులో పరిచయం కానుంది. రితేష్ రానా స్టైల్, సిగ్నేచర్ హ్యూమర్‌తో పాటు హై-ఎనర్జీ యాక్షన్ మేళవించిన జెట్లీ ఫన్-ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో తెలపనున్నారు మేకర్స్.

## విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో మరో కొత్త సినిమా

ఉఓంం ఎంటర్టైన్మెంట్స్ అనే బ్యానర్‌పై ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ‘ఖీ’. గోలి రామకృష్ణ దర్శక నిర్మానంలో వస్తున్న ఈ విలేజ్ బ్యాక్ డ్రాప్ సినిమాకు గాలి బాల కిరణ్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ సినిమా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాలతో ఘనంగా స్టార్ట్ అయింది. సంతోష్ కృష్ణన్, భాగ్య రెడ్డి, బ్రహ్మానందం రెడ్డి, దుర్గమ నాయుడు, పవన్, సిరి, సంధ్య, భాను చందర్, స్వాతి తదితరులు కీలకపాత్రలు పోషించనున్న ఈ సినిమా షూటింగ్ ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సంవత్సరంలోనే అక్టోబర్ 17వ తేదీన విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. ఈ మేరకు దర్శక నిర్మాత గోలి రామకృష్ణ మాట్లాడుతూ.. ‘ఈ చిత్రాన్ని రెండు షెడ్యూల్స్ లోనే మాకు ఉన్న స్క్రిప్ట్‌తో, నటీనటుల సహకారంతో చిత్ర షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పూర్తి చేస్తాము. మంచి సందేశాత్మకమైన చిత్రంగా మీ ముందుకు అక్టోబర్ 17వ తేదీన ఖీ చిత్రం రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర విషయాలు త్వరలోనే ఒక విభిన్నమైన శైలిలో తెలియజేస్తాము’ అన్నారు.





## ఈ థ్రిల్లర్ అందరికీ నచ్చుతుంది

కంటెంట్ కింగ్ శ్రీ విష్ణు హీరోగా హుస్సేన్ షా కిరణ్ తెరకెక్కించిన చిత్రం ‘మృత్యుంజయ్’. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ మార్చి 6న విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. ‘ఈ సినిమాలో అందరూ అద్భుతంగా నటించారు. ఈ మూవీని ఆడియెన్స్ చాలా ఫ్రెష్‌గా ఫీల్ అవుతున్నారు. సాగర్ మా అందరినీ చాలా కొత్తగా చూపించారు. హుస్సేన్ రైటింగ్, ట్విస్ట్‌లు అద్భుతంగా అనిపించాయి. కాళ భైరవ ఆర్‌ఆర్ చూసి నేను కూడా షాక్ అయ్యాను. ఆయన ఆర్‌ఆర్ వల్లే సినిమా స్థాయి పెరిగింది. ఈ చిత్రానికి ఆయనే నిజమైన హీరో. సినిమా చూసిన వాళ్లంతా గొప్పగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇంకా చూడని వాళు ంటే వెంటనే మా మూవీని చూడండి. తెలుగులో చాలా అరుదుగా వచ్చే థ్రిల్లర్‌లో ఇదొక మంచి సినిమా అవుతుంది. ఈ మంచి థ్రిల్లర్ అందరికీ నచ్చుతుంది తప్పకుండా చూడండి. ఇంకా మా మూవీని ఇలానే చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881